పునరావాసం కల్పించాలి

● బాధితులతో కలిసి సీపీఎం ఆందోళన

ప్రజా పాలన భవన్ ఎదుట సీపీఎం ఆందోళన

అమీర్‌పేట్, సెప్టెంబర్ 28: మూసీ నిర్వాసితుల పునరావాస అంశం ఒక కొలిక్కి వచ్చిన తరువాతే సుందరీకరణ, అభివృద్ధి పనులు చేపట్టాలని సీపీఎం హైదరాబాద్ సౌత్ జిల్లా కార్యదర్శి ఎండీ అబ్బాస్ ప్రభుత్వాన్ని కోరారు. పునరావాసం చూపడకుండా పేదలను బలవంతంగా తరలిస్తుంటే వారి పక్షాన సీపీఎం ఆందోళనను ఉధృతం చేస్తుందని హెచ్చరించారు. మూసీ సుందరీకరణకు తాము వ్యతిరేకం కాదని, అభివృద్ధి పేరుతో పేదలకు అన్యాయం జరిగితే సీపీఎం చూస్తూ ఊరుకోదన్నారు. లంగర్‌హౌజ్ డివిజన్ సర్వే నంబర్ 61లోని రామదేవ్‌గూడ పద్మానగర్‌కు చెందిన దాదాపు 150 కుటుంబాలు తమ ఇళ్లను కూల్చివేస్తామంటూ అధికారులు మార్కింగ్ చేస్తున్నారని, తమకు పునరావాసం కల్పించకుండా ప్రభుత్వం ఏ విధంగా ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటుందంటూ బేగంపేట్ ప్రజాపాలన భవన్ ఎదుట సీపీఎం ఆధ్వర్యంలో జరిగిన ఆందోళనలో పాల్గొన్నారు. అనంతరం సీపీఎం నాయకులు అబ్బాస్, విఠల్ మాట్లాడుతూ రోడ్డున పడుతున్న బాధితుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ముందు పునరావాసంపై దృష్టి సారించాలని, ఇండ్లు కోల్పోతున్న వారి జీవితాలు మరిన్ని కుదుపులకు గురి కాకుండా వారికి ఆమోదయోగ్యమైన రీతిలో పునరావాసం కల్పించిన తరువాతే అభివృద్ధి పనులు జరగాలని డిమాండ్ చేశారు. నాలుగున్నర దశాబ్దాలకు పైగా తమ చెమటను రక్తంగా మార్చి ఉన్న ఆస్తులు అమ్ముకొని, లోన్లు తీసుకొని ఇండ్లను నిర్మించుకున్నామని చెప్పారు. తమకు ప్రత్యామ్నాయం చూపకుండా ప్రభుత్వం ఏకపక్షంగా ఖాళీ చేయించే పనులను చేపడుతుండటం సమంజసం కాదన్నారు. గతంలో జరిగిన అనేక ప్రాజెక్టులను పరిశీలిస్తే ప్రభుత్వాలకు స్థలాల సుకరణ పట్ల ఉన్న ఆసక్తి, ఆయా ప్రాజెక్టుల నిర్మాణాల తరువాత నిర్వాసితుల పునరావాసంపై ఉండదని, గతంలో ఇటువంటి ఉదంతాలు చాలా ఉన్నాయన్నారు. ప్రభుత్వం బాధితులతో పునరావాసం అంశాలపై చర్చించకుండా ఏకపక్షంగా బుల్డోజర్లు తీసుకువచ్చి కూల్చివేస్తామంటూ చేస్తున్న హడావిడి పేదలను కుంగదీస్తోందన్నారు. ఇప్పుడు స్పందిస్తున్న వివిధ పక్షాలు తమ పార్టీలకు చెందిన నేతలు, భూకబ్జాదారులు పేదలకు వక్రమార్గంలో స్థలాలను అమ్ముతుంటుంటే ఏం చేశారంటూ ప్రశ్నించారు. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలో ఉన్న స్థలాలను అమ్ముతుంటే మీరేమి చేస్తున్నారంటూ మండిపడ్డారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా ఇందుకు కారకులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

టైలరింగ్ కుటుంబాలను ఆదుకోవాలి

వ్యక్తిగతంగా రూ.20వేల ఆర్థిక సహాయం అందజేసిన తలసాని

నష్టపోయిన టైలరింగ్ కుటుంబాలు, నాయకులతో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

మారేడ్‌పల్లి, సెప్టెంబర్ 28: మోండా మార్కెట్‌లోని ఓల్డ్ జైల్‌ఖానా గోడకూలి నష్టపోయిన ఆరు టైలరింగ్ కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. శనివారం మారేడ్‌పల్లిలోని తన కార్యాలయంలో బాధిత కుటుంబాలకు రూ.20 వేల చొప్పున వ్యక్తిగతంగా ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే అందజేసి అండగా నిలిచారు. ఆయన మాట్లాడుతూ మోండా మార్కెట్‌లో టైలరింగ్‌తో జీవనం సాగిస్తున్న కుటుంబాలు ప్రమాదంలో కుట్టు మిషన్లు, సామగ్రి నష్టపోయారని అన్నారు. దసరా, దీపావళి పండుగల సందర్భంగా స్టిచ్చింగ్ కోసం వచ్చిన బట్టలు సైతం మట్టిలో కలిసిపోయాయన్నారు. ప్రమాదం జరిగిన రోజే బాధితులను ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని కలెక్టర్‌కు లేఖ రాసినట్టు తలిపారు. ఎవరికి ఏ కష్టమొచ్చినా తానున్నాననే భరోసాను ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ కల్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు తలసాని స్కైలాబ్‌యాదవ్, నాగులు, రాములు, మహేందర్, మహేశ్, జయరాజ్, మేరు సంఘం నాయకులు శ్రీనివాస్, వెంకటేశ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు ఆహ్వానం

బల్కంపేట ఎల్లమ్మ దేవాలయంలో అక్టోబర్ 3 నుంచి 12 వరకు జరుగనున్న దసరా శరన్నవరాత్రోత్సవాలకు హాజరు కావాలని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్‌కు ఆలయ ఈవో కృష్ణ ఆహ్వానపత్రాన్ని అందజేశారు. శనివారం మారేడ్‌పల్లిలోని ఎమ్మెల్యే నివాసంలో మాజీ కార్పొరేటర్ ఎన్.శేషుకుమారి, ఆలయ చైర్మన్ కొత్తపల్లి సాయిగౌడ్‌తో కలిసి ఆహ్వానపత్రంతో పాటు అమ్మవారి ప్రసాదాన్ని అందజేశారు. – అమీర్‌పేట్

కాంగ్రెస్ పార్టీ మాటను నిలబెట్టుకోవాలి

ఉస్మానియా యూనివర్సిటీ, సెప్టెంబర్ 28: కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని తెలంగాణ స్టేట్ ఆల్ యూనివర్సిటీస్ పార్ట్ టైం టీచర్స్ అసోసియేషన్ (టీజీ ఏయూపీటీఏ) డిమాండ్ చేసింది. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ వెలువరించిన మేనిఫెస్టోలో పేర్కొన్న హామీని తప్పనిసరిగా అమలు చేయాలని కోరింది. ఈ మేరకు అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతినిధులు రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావును కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం, వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పార్ట్ టైం లెక్చరర్ల సమస్యలు పరిష్కరించాలని కోరారు. మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా పార్ట్ టైం లెక్చరర్లకు నెలకు రూ.50,000 వేతనం, పన్నెండు నెలల పాటు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించారని, సమస్యను కేబినెట్‌లో చర్చిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు రవీందర్ గౌడ్, ఎర్రం నాగేంద్రం, కుమారస్వామి, శ్రీలక్ష్మి, భిక్షపతి, శంకర్, కొండల్, లింగస్వామి, గట్టయ్య, శ్రీనివాసులు, సాయిలు, గంగాధర్, యుగంధర్, రాము, మహేశ్, శేఖర్, ఎండీ ఖాన్, భీంరావు, వేణుగోపాల్, నరేశ్, సాయిలు, షరీఫ్, పల్లవి పాల్గొన్నారు.

సామాన్యుల సంక్షేమమే లక్ష్యం

డాక్టర్ సుధాకర్ సమక్షంలో ఆమ్‌ఆద్మీ పార్టీలో చేరుతున్న కాంగ్రెస్ నాయకులు కలీబాబా

చిక్కడపల్లి, సెప్టెంబర్ 28: సామాన్య ప్రజల సంక్షమమే లక్ష్యంగా ఆమ్‌ఆద్మీ పనిచేస్తుందని ఆ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ తెలిపారు. శనివారం లిబర్టీలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ మైనార్టీ విభాగం వైస్ చైర్మన్ కలీం బాబాతో పాటు నగరానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు సయ్యద్, ఎండీ రహీం, అక్బర్, నూర్ అన్వారుల్, మాజీద్, అత్తార్ తదితరులు సుధాకర్ సమక్షంలో ఆమ్‌ఆద్మీలో చేరారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు బుర్ర రాముగౌడ్, సోలమన్ రాజ్, ఎంఏ మజీద్, జిల్లోజు హేమ, ఆఫస, జావీద్, షరీఫ్, దర్శనం రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

నవరాత్రి ఉత్సవాలకు ఆహ్వానం

సికింద్రాబాద్, సెప్టెంబర్ 28: అమ్మవారి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పలువురు నాయకులను ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానించారు. బీదలబస్తీలోని రేణుకా ఎల్లమ్మ ఆలయ ఆవరణలో జరిగే పూజలకు హాజరు కావాలని శనివారం కమిటీ సభ్యులు కాంగ్రెస్ నాయకులు సందీప్, సాయిబాబాకు అందజేసి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు ఎన్.సీతారాం, ప్రధాన కార్యదర్శి వీజే శేషగిరిరావు, జీఎం మల్లేశ్, గోవింద్, రాజ మౌళి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

పీడీఎస్‌యూ సభను జయప్రదం చేయండి

వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న అతిథులు, విద్యార్థి నాయకులు

ఉస్మానియా యూనివర్సిటీ: తెలుగు నేలపై విద్యార్థి ఉద్యమ చరిత్రలో చెరగని ముద్ర వేసుకున్న పీడీఎస్‌యూ తన యాభై ఏండ్ల ఉత్సవ సభను నిర్వహించుకోవడం చారిత్రాత్మకమని ప్రొఫెసర్ హరగోపాల్ అన్నారు. అక్టోబర్ 24న ఓయూ ఠాగూర్ ఆడిటోరియంలో జరుగనున్న సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సభకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఓయూ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఓయూ అధ్యాపకులు డాక్టర్ కొండా నాగేశ్వర్‌రావు, డాక్టర్ ఇ.ఉపేందర్, డాక్టర్ దుబ్బ రంజిత్, పీడీఎస్‌యూ పూర్వ నాయకులు కామ్రేడ్ ఎం.శ్రీనివాస్, మల్లిక్, ఏడీ రాము, స్వప్న, రాష్ట్ర అధ్యక్షుడు పి.మహేశ్, ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు, నాయకులు బోనగిరి మధు, మంద నవీన్, శ్యామ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

30న స్వర్ణోత్సవ సంబురాలు

ముషీరాబాద్: ఈనెల 30న పీడీఎస్‌యూ స్వర్ణోత్సవ సంబురాలు నిర్వహిస్తున్నట్టు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పెద్దింటి రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్ శనివారం విలేకరులకు తెలిపారు. ఓయూ ఠాగూర్ ఆడిటోరియంలో ఏర్పాట్లు జరుగుతున్నట్టు పేర్కొన్నారు. ఆర్ట్స్ కాలేజీ నుంచి ఠాగూర్ ఆడిటోరియం వరకు భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. జస్టిస్ జీబీ కొల్సేపాటిల్, ప్రొ.హరగోపాల్, కె.శ్రీనివాస్, సతీశ్‌చంద్ర, పాల్గొననున్నట్టు తెలిపారు. పీడీఎస్‌యూ నాయకులు ఎస్.అనిల్, కె.ప్రవీణ్, రాకేశ్, కావ్య తదితరులు పాల్గొన్నారు.

విదేశీ భాషల డిప్లామా కోర్సుల పరీక్ష ఫీజు స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ, సెప్టెంబర్ 28: ఓయూ పరిధిలోని విదేశీ భాషల డిప్లామా కోర్సుల పరీక్ష ఫీజును స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఫ్రెంచ్, జర్మన్ భాషల్లో జూనియర్, సీనియర్ డిప్లామా కోర్సుల రెగ్యులర్ పరీక్ష ఫీజును వచ్చే నెల 9తేదీలోగా సంబంధిత కళాశాలల్లో చెల్లించాలని చెప్పారు. రూ.300 అపరాధ రుసుముతో 16వ తేదీ వరకు చెల్లించవచ్చన్నారు. పరీక్షలను ఏప్రిల్‌లో నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామన్నారు.

దూరవిద్య కోర్సుల పరీక్ష తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ దూరవిద్యాకేంద్రమైన ప్రొఫెసర్ జి.రాంరెడ్డి సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ (పీజీఆర్ఆర్‌సీడీఈ) ద్వారా అందించే వివిధ కోర్సుల పరీక్ష తేదీలను ఖరారు చేసినట్టు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఎంసీఏ మొదటి, మూడో సెమిస్టర్ ప్రాక్టికల్ పరీక్షలను వచ్చే నెల 5వ తేదీ నుంచి, పీజీడీసీఏ మొదటి, రెండో సెమిస్టర్ బ్యాక్‌లాగ్, అడ్వాన్స్‌డ్ డిప్లామా ఇన్ కంప్యూటర్ అప్లికేషన్స్ మొదటి సెమిస్టర్ మెయిన్ పరీక్షలను వచ్చే నెల 16వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

అక్టోబర్ 1 నుంచి ఓయూ పీజీ పరీక్షలు

ఉస్మానియా యూనివర్సిటీ, సెప్టెంబర్ 28: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని అన్ని పీజీ కోర్సుల పరీక్షలను వచ్చే నెల 1వ తేదీ నుంచి నిర్వహించనున్నట్టు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఏ, ఎంకామ్, ఎమ్మెస్సీ, ఎంకామ్ (ఐఎస్), ఎంఎస్‌డబ్ల్యూ, ఎంలిబ్ఎస్సీ, ఎంజేఅండ్ఎంసీ తదితర కోర్సుల మొదటి, మూడో సెమిస్టర్ బ్యాక్‌లాగ్, ఇంప్రూవ్‌మెంట్ పరీక్షలను 1వ తేదీ నుంచి నిర్వహించనున్నట్టు వివరించారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

విజేతలుగా నిలిచిన జట్టు సభ్యులు

బొల్లారం, సెప్టెంబర్ 28: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ఉప విద్యాధికారి బాలునాయక్ అన్నారు. తిరుమలగిరి ప్రభుత్వ బాలుర పాఠశాలలో 68వ (ఎస్‌జీఎఫ్ఐ) ఇంటర్ డిస్ట్రిక్ స్కూల్స్ లెవెల్ కబడ్డీ, ఖో-ఖో టోర్నమెంట్ పోటీలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా డిప్యూటీ ఈవో బాలునాయక్, డిప్యూటీ ఐఓఎస్ మారేడ్‌పల్లి జోన్ విష్ణువర్ధన్‌రెడ్డి, మధన్ మోహన్, శ్రీదేవి హాజరయ్యారు. అనంతరం విజేతలుగా నిలిచిన జట్టుకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మారేడ్‌పల్లి జోన్ సెక్రటరీ ఎం.జ్యోతి, నరసింహారెడ్డి, శ్రీధర్, శాంత్‌రెడ్డి, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

నడక గుండెను కాపాడుతుంది

అమీర్‌పేట్, సెప్టెంబర్ 28: ప్రతిరోజు నడక గుండెను కాపాడుతుందని బేగంపేట్ మెడికవర్ ఆసుపత్రి కన్సల్టెంట్ ఇంటర్నెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ సాకేత్ అన్నారు. ప్రపంచ గుండె దినోత్సవాన్ని పురస్కరించుకుని మెడికల్ ఆసుపత్రి నుంచి పంజగుట్ట చౌరస్తా వరకు, తిరిగి అక్కడి నుంచి మెడికవర్ వరకు నిర్వహించిన 2కె వాక్‌ను తోటి వైద్యులు డాక్టర్ సుధీర్, డాక్టర్ రాజ్‌కుమార్‌తో కలిసి ప్రారంభించారు. ప్రతిఒకరు ఏడాదికి ఒకసారైనా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం అవసరమన్నారు.

బీవోబీ ఆధ్వర్యంలో స్వచ్ఛతా హి సేవ

సిటీబ్యూరో, సెప్టెంబర్ 28 (నమస్తే తెలంగాణ): బ్యాంక్ ఆఫ్ బరోడా ఆధ్వర్యంలో నగరంలో స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. పరిసరాల స్వచ్ఛత, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించేలా సికింద్రాబాద్, చిలకలగూడలోని పద్మారావునగర్ పార్క్ వద్ద శ్రమదానం చేశారు. అనంతరం మొక్కలు నాటు. కార్యక్రమంలో బీవోబీ రీజనల్ హెడ్ ఆదిత్య కుమార్ కన్నుజియా, డిప్యూటీ రీజనల్ మేనేజర్ ప్రవాకర్ జపత్ సింగ్, పలువురు బ్యాంక్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ముగిసిన జోనల్ క్రీడలు

కంటోన్మెంట్: గిరిజన ఆశ్రమ పాఠశాలల వసతిగృహాల్లో ఉంటున్న విద్యార్థుల్లో క్రీడా ప్రతిభను వెలికితీయడానికి డివిజన్, జోనల్ రాష్ట్ర స్థాయిల్లో క్రీడలు నిర్వహిస్తున్నట్టు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి ఆర్.కొటాడి అన్నారు. హైదరాబాద్ డివిజన్ స్థాయి గిరిజన ఆశ్రమ పాఠశాలల విద్యార్థుల క్రీడలు బోయిన్‌పల్లి మైదానంలో శనివారం ముగిశాయి. కంటోన్మెంట్ స్పోర్ట్స్ అసోసియేషన్ చైర్మన్ జంపన ప్రతాప్‌తో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. నవంబర్‌లో ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరులో రాష్ట్ర స్థాయి క్రీడలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. సుధాకర్, లాలు, అధికారులు రఘుమారెడ్డి, ఎల్లమ్మ, వెరోనికా, నీలిమ పాల్గొన్నారు.

బ్రాహ్మణులకు రక్షణ కల్పించాలి

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కుందేటి ప్రసాద్‌శర్మ

సికింద్రాబాద్, సెప్టెంబర్ 28: సనాతన ధర్మ కోసం కృషి చేస్తున్న బ్రాహ్మణ పూజారులపై హిందూ వ్యతిరేక శక్తులు జరుపుతున్న దాడుల నుంచి రక్షణ కల్పించాలని అందేపల్లి కనకదుర్గ బ్రాహ్మణ సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు కుందేటి ప్రసాద్‌శర్మ కోరారు. శనివారం ఇందిరా నగర్‌కాలనీ సంఘం కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ తమ సంఘం తరపున 13 ఏండ్లుగా బ్రాహ్మణ కుటుంబాలకు పితృ పూజలు, అన్నదానం నిర్వహిస్తున్నామని, తమకు ఇబ్బందులు, ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని ఆరోపిస్తూ చుట్టుపక్కల వారు తమపై ఈనెల 26న దాడి, దౌర్జన్యం చేశారని తెలిపారు. తమకు రక్షణ కల్పించాలని కోరారు. తాము చేసే పూజలపై కక్షకట్టి పోలీసులకు ఫిర్యాదు చేస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని తూర్పు మండల అడిషనల్ డీసీపీకి తెలియజేశామని చెప్పారు. సమావేశంలో బ్రాహ్మణ సంఘం నాయకులు పిల్లలమర్రి శేషగిరిరావు, తుమ్మనూరి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

సీవరేజీ పనులు పూర్తి చేయాలి

చిక్కడపల్లి, సెప్టెంబర్ 28: గాంధీనగర్ డివిజన్‌లో రూ.21లక్షల వ్యయంతో ప్రారంభమైన నూతన సీవరేజీ పైప్‌లైన్ పనులు శనివారం స్థానిక కార్పొరేటర్ పావని, వాటర్‌వర్క్స్ డీజీఎం కార్తీక్ రెడ్డి కలిసి పర్యవేక్షించారు. ఆమె మాట్లాడుతూ పనులు నిర్ణీతకాలంలో పూర్తిచేసి అందుబాటులోకి తేవాలని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ సికింద్రాబాద్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్‌కుమార్, నేతలు ఎకాంత్, ఉమేశ్, ఆనంద్‌రావు, సాయికుమార్, జ్ఞానేశ్వర్, బస్తీవాసులు పాల్గొనారు.

హామీల అమలులో విఫలం

మారేడ్‌పల్లి, సెప్టెంబర్ 28: రాష్ట్ర ప్రభుత్వం హామీలు నెరవేర్చడంలో విఫలమైందని కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యుడు జె.రామకృష్ణ అన్నారు. 'మీట్ యువర్' మెంబర్ కార్యక్రమంలో భాగంగా శనివారం ఆరో వార్డులోని జూపిటర్‌కాలనీ, కిరణ్ ఎన్‌క్లేవ్, వాహినికాలనీ, రాధాస్వామి, రైల్ ఎన్‌క్లేవ్ కాలనీవాసులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తాగునీరు, డ్రైనేజీ సమస్యలను కాలనీవాసులు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం రామకృష్ణ మాట్లాడుతూ కంటోన్మెంట్ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నయాపైస ఇవ్వలేదన్నారు. ప్రజలకు తాగునీరు సరఫరా చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. అధికారంలోకి రాక ముందు అనేక హామీలిచ్చిన కాంగ్రెస్ నాయకులు అమలు విషయాన్ని మరిచిపోయారని అన్నారు. కార్యక్రమంలో వివిధ కాలనీల అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

అర్హులైన పేదలకు డబుల్ ఇండ్ల కేటాయింపు


కంటోన్మెంట్ మూడో వార్డులోని శ్రీరామ్‌నగర్ బస్తీలో స్థానిక మహిళలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీగణేశ్

మారేడ్‌పల్లి, సెప్టెంబర్ 28: అర్హులైన పేలకు డబుల్ ఇండ్లను కేటాయించనున్నట్టు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేశ్ తెలిపారు. కంటోన్మెంట్ మూడో వార్డులోని మడ్‌పోర్టు, గాంధీనగర్, శ్రీరామ్‌నగర్ బస్తీ బస్తీలో ఎమ్మెల్యే పర్యటించారు. నియోజకవర్గ పరిధిలోని శ్రీరామ్‌నగర్, మారేడ్‌పల్లి, సిల్వర్ కాంపౌండ్, నారాయణ జోపిడి సంఘం ప్రాంతాల్లో పెండింగ్‌లో ఉన్న డబుల్ ఇండ్లను లబ్ధిదారులకు అందజేయనున్నట్టు వెల్లడించారు. స్థానికేతరులకు కేటాయిస్తారనే వార్తలను ప్రజలు నమ్మవద్దని సూచించారు. వీలైనంత తొందరగా లబ్ధిదారులకు ఇండ్లను కేటాయిస్తామని చెప్పారు. అర్హులైన లబ్ధిదారులు ఆర్టీఓ, తహసీల్దార్‌లకు దరఖాస్తు చేసుకోవాలని, అనంతరం రెవెన్యూ అధికారులు వచ్చి స్థానికంగా లబ్ధిదారులను ఎంపిక చేసి, పారదర్శకంగా ఇండ్లను కేటాయిస్తారని పేర్కొన్నారు.

సహజ సిద్ధ జీవన విధానమే ఆరోగ్యానికి మేలు

సమావేశంలో మాట్లాడుతున్న నిర్వాహకుడు శ్రీనివాస్ గుప్తా, వైద్యులు

బొల్లారం, సెప్టెంబర్ 28: సహజ సిద్ధమైన జీవన విధానం ద్వారానే ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని పతంజలి వెల్‌నెస్ సెంటర్ నిర్వహకుడు డాక్టర్ శ్రీనివాస్ గుప్తా అన్నారు. శనివారం ఒకటో వార్డు పరిధిలోని బోయిన్‌పల్లి అయ్యప్ప కాలనీ వెల్‌నెస్ సెంటర్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. డాక్టర్ గుప్తా మాట్లాడుతూ ఆరోగ్యకర అలవాట్లతో పాటు సరైన యోగ, వ్యాయామాలతో సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైద్యులు హరిద్వార్, వినీత్, నాచురోపతి వైద్యురాలు హైమావతి, రోహిత్ పాల్గొన్నారు.

అలరించిన మధురగీతాల విభావరి

ముషీరాబాద్, సెప్టెంబర్ 28: కల్పన కళానికేతన్ ఆధ్వర్యంలో శనివారం చిక్కడపల్లి త్యాగరాయగానసభలో నిర్వహించిన హింది, తెలుగు మధురగీతాల విభావరి ఆకట్టుకుంది. సంస్థ నిర్వాహకుడు దొంతి జంగయ్యగౌడ్ నిర్వహణలో అయోధ్య రామయ్య, భీంరావు, మాన్ సింగ్, గడ్డం లాలయ్య చౌదరి ఆలపించిన జేసుదాసు, బాలసుబ్రహ్మణ్యం, కిషోర్ అలానాటి గాయకుల గీతాలు అలపించి రంజింపచేశాయి. అనువేగా టెక్నాలజీస్ ఎండీ వడ్లమాను వెంకటేశ్వర్లు, గాయకుడు బాలకామేశ్వర్‌రావు గాయకులను సత్కరించారు.

యకులను సత్కరించిన వడ్లమాను వెంకటేశ్వర్లు

మాన్సన్ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ స్కూల్ ఆఫ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ వార్షికోత్సవం బేగంపేట్ కంట్రీక్లబ్‌లో ఘనంగా జరిగింది. ఎంబీఏ, బీబీఏ పట్టాలు అందుకున్న విద్యార్థులకు సన్మానం జరిగింది. సంస్థ డీన్ డాక్టర్ లావణ్య కందూరి మాట్లాడుతూ పట్టాలు అందుకున్న వారు వ్యాపార ప్రపంచంలో చిత్తశుద్ధితో ముందడుగు వేయాలని సూచించారు. నూతన విద్యార్థులకు స్వాగతం పలికారు. – అమీర్‌పేట్

ఘనంగా భగత్‌సింగ్ జయంతి

ఉస్మానియా యూనివర్సిటీ: స్వాతంత్ర్య సమరయోధుడు భగత్ సింగ్ 117వ జయంతిని ఓయూలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆర్ట్స్ కళాశాల ఆవరణలో భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అమీర్‌పేట్‌లోని భగత్‌సింగ్ విగ్రహం వద్ద మాజీ కార్పొరేటర్ ఎన్.శేషుకుమారి పుష్పాంజలి ఘటించారు. న్యూబోయిన్‌పల్లి ప్లేగ్రౌండ్‌లో కంటోన్మెంట్ స్పోర్ట్స్ అసోసియేషన్ చైర్మన్ జంపన ప్రతాప్ నివాళులర్పించారు.

అభివృద్ధిలో జాతీయ విద్యా విధానం అమలు కీలకం

ఉస్మానియా యూనివర్సిటీ, సెప్టెంబర్ 28: జాతీయ అభివృద్ధిలో జాతీయ విద్యా విధానం అమలు ఎంతో కీలకమని కేంద్ర విద్యాశాఖ సహాయ మంత్రి సుకాంత మజుందార్ అన్నారు. జాతీయ విద్యా విధానం 2020ను దాని అసలైన స్ఫూర్తితో అమలు చేస్తే వికసిత్ భారత్ 2047 లక్ష్యం సిద్ధిస్తుందని చెప్పారు. దీని అమలులో అన్ని విద్యా సంస్థలకు ఇంగ్లిష్ అండ్ ఫారెన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ (ఇఫ్లూ) ఆదర్శంగా నిలుస్తోందని ప్రశంసించారు. ఇఫ్లూలోని మల్టీ పర్పస్ ఇండోర్ స్టేడియంలో 'సఫాయి మిత్ర సురక్ష శివిర్'ను శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సుకాంత మజుందార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వచ్ఛతా హీ సేవ 4.0 క్యాంపెయిన్‌లో భాగంగా పారిశుద్ధ్య కార్మికులకు ఘనంగా సన్మానం చేశారు. అనంతరం, 60 మంది పారిశుద్ధ్య కార్మికులకు శానిటేషన్ కిట్లను అందజేశారు. అనంతరం, వర్సిటీలో లైబ్రరీ రీడింగ్ రూమ్‌ను ప్రారంభించి, 'ఏక్ పేడ్ మా కే నామ్'లో భాగంగా మొక్కను నాటారు. ఆ తరువాత వర్సిటీ అధికారులతో సమావేశమయ్యారు. సుకాంత మజుందార్ మాట్లాడుతూ, ఇఫ్లూలో ప్రస్తుతం అందిస్తున్న కోర్సులకు అదనంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషీన్ లెర్నింగ్, సైంటిఫిక్ పబ్లిషింగ్ వంటి రంగాల్లో కోర్సులను ప్రారంభించాలని సూచించారు. భవిష్యత్తు ఉన్